క్లుప్తంగా

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం



కాలిపోయిన పూరిల్లు

కోటవురట్ల : అగ్ని ప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైంది. టి.జగ్గంపేట శివారు తిమ్మాపురం గ్రామంలో బంగారు అప్పారావుకు చెందిన పూరిల్లు ఆదివారం అర్ధరాత్రి సంబవించిన ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. కూలిపనులు చేసుకుని సంపాదించిన రూ.45 వేలు నగదు, బట్టలు, మంచాలు, టీవీ, ఇతర సామాన్లు పూర్తి కాలిపోయినట్టు బాధితుడు అప్పారావు తెలిపారు. ఎవరో కావాలనే నిప్పు పెట్టినట్టు అప్పారావు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

సమన్వయంతో సేవలందించండి



మాట్లాడుతున్న మునగపాక సర్పంచ్ అప్పారావు

మునగపాక : ప్రభుత్వ పథకాల పంపిణీలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయం చేసుకోవాలని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో సోమవారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చిన సచివాలయ వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. తమకు కేటాయించిన క్లస్టర్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. పంచాయతీ కార్యదర్శి అజయ్‌బాబు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ,సచివాలయ కన్వీనర్ టెక్కలి కొండలరావు పాల్గొన్నారు.

సచివాలయ భవనానికి శంకుస్థాపన



సచివాలయం భవనం సిమ్మెంట్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : గ్రామ సచివాలయాల్లో మండల స్థాయి కార్యాలయాల్లో చేసేనులకు పరిష్కారం దొరుకుతాయని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వాకపాడు సచివాలయంలో రూ 40 లక్షల రూపాయులతో చేపట్టే నూతన భవన నిర్మాణ శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిమెంట్ మాల్‌ను కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా వేసి పనులు వేగవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్, మండల ఇంజినీర్ దుర్గాశంకర్, ఏపీవో సత్యవతి పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



టీవీఎస్ మోటార్ సైకిల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకునే విధంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పథకాలు ప్రవేశ పెడుతున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు క్యాంపు కార్యాలంలో ఉద్దండపురం మత్స్యకార సొసైటీ సభ్యులకు టీవీఎస్ మోటార్ సైకిల్ ప్రారంభించారు. 50 శాతం రాయితీతో ఈ బైకును అందజేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సీరం నరసింహమూర్తి, గొర్ల బాబూరావు, శేషారత్నం, తాతబాబు పాల్గొన్నారు.

చిరస్మరణీయంగా ప్రజా సంకల్పయాత్ర

- ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు
- యాత్ర జరిగి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి, సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- మోసయ్యపేటలో కుటుంబానికి ఆపన్న హస్తం
- మోసయ్యపేట, చోడపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



గడప గడపకు కార్యక్రమంలో ప్రజలతో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

అచ్యుతాపురం(అనకాపల్లి) : ప్రజల సమస్యల్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి తెలుసుకునేందుకు దోహదపడిన ప్రజా సంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తయిందని యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణ మూర్తి రాజు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని చోడపల్లి సచివాలయం పరిధిలో ఉన్న మోసయ్యపేట, చోడపల్లి గ్రామాలలో సోమవారం ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చోడపల్లి సచివాలయం వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి అక్కడి వారికి పంచారు. ప్రతిష్టాత్మకమైన ప్రజా సంకల్ప యాత్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన గుర్తింపును సమోదు చేసుకుందని ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని జగన్‌మోహన్‌రెడ్డి తెలుసుకొని మ్యానిఫెస్టో రూపొందించారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అందరికీ పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవ రత్నాల కరపత్రాలను పంపిణీ చేశారు. మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు గురించి ఆరా తీశారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందని వారు ఎవరైనా ఉంటే తమను గానీ, నేరుగా వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని గానీ సంప్రదించాలని సూచించారు. మోసయ్య పేటలో భార్య చనిపోయిన ఈగల రమణ దీన స్థితిని తెలుసుకొని పది వేల రూపాయల సొంత నగదుని అందజేశారు. సర్పంచ్‌లు పైడిరాజు, వెంకట్, ఎంపీపీ భర్త కోన బుజ్జి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, ఎంపీటీసీ లాలం శ్రీను, చోడపల్లి సచివాలయ కన్వీనర్ నాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు పాల్గొన్నారు.

తులసీరావు మృతి పాడిరైతులకు తీరని లోటు



తులసీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్, తదితరులు

మునగపాక : విశాఖ డెయిరీ చైర్మన్ దివంగత ఆడారి తులసీరావు మృతి పాడి రైతులకు తీరని లోటని ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మునగపాక నందీశ్వర ప్రాంగణంలో సోమవారం తులసీరావు చిత్రపటం వద్ద పలు రాజకీయ పార్టీల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విశాఖడెయిరీ ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టిన తులసీరావు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఎంతో మంది పిల్లల చదువులకు తులసీరావు అందించిన సేవలు మరువలేనివన్నారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందించిన తులసీరావు కుటుంబానికి ఆయన సంతాపం తెలిపారు. ఏళ్ల తరబడి రైతులతో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. పాలసంఘ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, డెయిరీ జోనల్ మేనేజర్ రమణ, సివిల్ ఇంజినీర్ వెలగా సురేష్‌కుమార్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు,పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దాడి ముసిలినాయుడు, టెక్కలి కొండలరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు ఎంపీటీసీ సూరిశెట్టి రాము, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబుతో పాటు పలు పాల సంఘాల అధ్యక్షులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు న్యాయం



వాకపాడు గ్రామంలో లబ్ధిదారునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామాల్లో పేదవాడికి న్యాయం చేకూరుతోందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వాకపాడు గ్రామంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పింఛన్లు సకాలంలో సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం సచివాలయ సిబ్బంది గ్రామంలో అందుబాటులో ఉంటున్నారా? వీధుల్లో తలెత్తే సమస్యలు గ్రామ వలంటీర్ ద్వారా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం జరుగుతోందా? అని ఎమ్మెల్యే గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వాల్లో ఏ పథకం కావాలన్నా కాళ్లు అరిగేలా తిరిగే వారమని, ఇప్పుడు మా అర్హతను కూడా గ్రామ వలంటీర్ వచ్చి చెబుతున్నారని అవసరమైన ధ్రువపత్రాలు తీసుకుని దరఖాస్తులు పెడుతున్నారని పలువురు ఆనందంగా ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు మాతా గురునాథరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పిట్ల నాయుడు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, ఈతకొట్టు నాగు, నాగరాజు, ఎస్.రాయవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ అల్లాడ నాగరాజు, మండల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి



మాట్లాడుతున్న మూలపేట సర్పంచ్ గంగప్పలనాయుడు

మునగపాక : మూలపేటలోని సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు అన్నారు.గ్రామాభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలన్నారు. మూలపేటలో సోమవారం పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గంగప్పలనాయుడు మాట్లాడుతూ మూలపేటలో తాగునీరు, వీధి దీపాలు,పారిశుధ్యం మెరుగునకు పాలకవర్గం పాటుపడుతుందన్నారు.అధికారుల సహకారంతో మూలపేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉప సర్పంచ్ మొల్లేటి దేవీ చంద్ర, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఉపాధి హామీ పథకం ఏపీవో ఎరకయ్య, పీఎంసీ చైర్మన్ ఆడారి మోహనరావు, పాలసంఘ అధ్యక్షులు నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ జ్యోత్స్న ఆదికుమార్, రైతు సంఘ అధ్యక్షుడు శరగడం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట



ముత్రాసు కాలనీలో పాఠశాలను పునఃప్రారంభిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ

మునగపాక : విద్యారంగ అభివృద్ధికి సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. మండలంలోని నాగులాపల్లి ముత్రాసుకాలనీలో జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణతో కలిసి సోమవారం పాఠశాలను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రత్యేక కృషి కారణంగా మూతబడిన పాఠశాల తిరిగి పునః ప్రారంభానికి నోచుకుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుగోపాలరావు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపీటీసీ మళ్ల కాశీసురేష్, హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ,ఎంపీడీవో రవికుమార్, ఈవోఆర్డీ ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, వైఎస్సార్‌సీపీ నేత బొడ్డేడ బుజ్జి పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగుకు సహకరించండి



గ్రామంలో చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్

కోటవురట్ల : కె.వెంకటాపురం గ్రామంలో సోమవారం పారిశుధ్య పనులు నిర్వహించారు. వీధుల్లో చెత్తను సేకరించి డ్రైనేజీలలో పూడికతీత పనులు నిర్వహించారు. సర్పంచ్ పైల శ్రీదేవి మంగా ఇందిర భవానీ మాట్లాడుతూ పండుగ నేపథ్యంలో గ్రామంలో ఆరోగ్యకర వాతావరణానికి అందరూ సహకరించాలన్నారు. నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే చెత్తను వేయాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలని కోరారు.

నాయీ బ్రాహ్మణులు ఏకతాటి పైకి రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుంపాల గణేష్

అచ్యుతాపురం(అనకాపల్లి): నాయీ బ్రాహ్మణులు ఒకే తాటిపైకి వచ్చి సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు తుంపాల గణేష్ అన్నారు. అచ్యుతాపురం మండల కేంద్రంలో సోమవారం మండల స్థాయి నాయీ బ్రాహ్మణుల సంఘం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని గణేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లపూడి అనిల్‌కుమార్, కేసనకుర్తి శివ, కోడూరు సింహాచలం, రాజాన రాము, అయినపర్తి శంకర్‌రావు, బయ్యవరపు సన్యాసిరావు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

పాయకరావుపేట : మంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులు సుమారు 80 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. పెంటకోట గ్రామానికి చెందిన బొలిశెట్టి వెంకట ప్రసాద్ సమకూర్చిన పౌష్టికాహారం పంపిణీ చేశారు. వైద్యాధికారిణి స్వరాజ్యం వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. పీహెచ్‌సీ మాజీ చైర్మన్ కోనే కొండలరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ



మాట్లాడుతున్న ఎస్‌ఐ భీమరాజు

మునగపాక : దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ చల్లా భీమరాజు కోరారు. మునగపాకలోని ఎంఎస్ఆర్ డిగ్రీకళాశాల వద్ద సోమవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఈవ్‌టీజింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. యువత ఎవరైనా ఇబ్బందులు పెడితే స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. పలువురు విద్యార్థినులు సమావేశంలో పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



గర్భిణికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్

రాంబిల్లి : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్. వెంకటేష్, డాక్టర్ శ్రావణి అన్నారు. సోమవారం దిమిలి పీహెచ్‌సీలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహారం తీసుకోవాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ వెంకటేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే గొల్ల బాబూరావు
- దోసలపాడులో సచివాలయానికి ప్రారంభోత్సవం



దోసలపాడులో సచివాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న బాబూరావు

నక్కపల్లి : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసిన ఆంధ్రప్రదేశ్ వైపు దేశం అంతా చూస్తోందని, ఈ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని తమ రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నాయని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. సోమవారం ఆయన దోసలపాడులో నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయాలను ఏర్పాటు చేసి 12 ప్రభుత్వ శాఖల సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సచివాలయాల్లో ప్రజలకు సేవలందించడానికి జగనన్న ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. సచివాలయాలకు వలంటీర్లను అనుసంధానం చేయడం ద్వారా ప్రతి 50 కుటుంబాలకు నియమితులైన వలంటీరు ప్రజల చెంతకే వెళ్లి వారికి కావాల్సిన పనులు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మండల కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా గ్రామాల్లోనే దాదాపు 300 రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. పింఛను, రేషన్‌కార్డు, కుల ఆదాయ నివాస ధ్రువపత్రాలు, రైతు భరోసా, మ్యూటేషన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఎలక్ట్రిక్ బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇలా వివిధ రకాల ప్రభుత్వ సేవలు సచివాలయాల్లో అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయాల ద్వారా అవినీతి రహిత పాలన అందజేయడం జరుగుతోందన్నారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. త్వరలోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా సచివాలయాల్లో అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. అలాగే రైతుల సౌకర్యార్థం రైతు భరోసా కేంద్రాలను కూడా నిర్మించడం జరిగిందన్నారు. విత్తనాలు ఎరువులు ఆర్‌బీకేల ద్వారా సరఫరా చేయడంతో పాటు, ధాన్యం కొనుగోలు కూడా ఆర్‌బీకేల ద్వారా చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. రైతులు విత్తనాలు ఎరువుల కోసం ప్రైవేటు షాపుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. నాణ్యమైన నచ్చిన ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు, వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, మండలపార్టీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు మణిరాజు, ఎంపీటీసీలు పక్కుర్తి రమణ, లొడగలచంద్రరావు, తోట సత్తిబాబు,ఎ పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు, పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, ఏవో ఉమాప్రసాద్, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం స్థానిక నాయకులు ప్రకాష్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి



డీటీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నక్కపల్లి : మండలంలో జగన్నాథపురం, ముకుంద రాజుపేట ఎస్సీ కాలనీల వారికి శ్మశాన వాటిక లేదని రెండు గ్రామాల వారికి శ్మశానానికి స్థలం కేటాయించాలని స్థానిక నాయకులు కుంచాసురేష్, కాకర వెంకటరావు, జల్లూరి సుదర్సన్, చెక్కా అప్పలకొండ తదితరులు సోమవారం తహసీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రిని కోరారు. వీరంతా స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నీరజను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామాల్లో ఉన్న శ్మశాన వాటిక పోలవరం ఎడమ కాలువ నిర్మాణంలో కనుమరుగైందన్నారు. అప్పటినుంచి మరణించిన వారికి అంతిమ సంస్కారాలకు నానా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇటీవల గ్రామాల్లో ఎస్సీ కాలనీ వాసులకు ప్రత్యేకంగా శ్మశాన వాటికలు కోసం స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశిస్తూ జీవో విడుదల చేశారన్నారు. మా రెండు గ్రామాల వారికి శ్మశానం కోసం స్థలం కేటాయించాలని వారు కోరారు.

మానవత్వం చాటుకున్న బొడ్డేడ మిత్రమండలి



కుటుంబ సభ్యులకు రూ.30వేల సాయం అందజేస్తున్న బొడ్డేడ మిత్రమండలి సభ్యులు

మునగపాక : ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి సభ్యులు మానవత్వం చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి మిత్రమండలి ద్వారా రూ.30 వేల సాయం అందించారు. మునగపాక పంచాయతీ వీధికి చెందిన మాదాబత్తుల పుష్ప గత నెల క్రితం క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందింది. పుష్ప దంపతులకు అయిదురు సంతానం కావడంతో కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు తమవంతు సాయంగా బొడ్డేడ ప్రసాద్ రూ.10 వేలు సొంత నగదు అందజేయగా మిత్రమండలి నుంచి రూ.20 వేలు సేకరించి వెరసి రూ.30వేల సాయాన్ని సోమవారం పుష్ప కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పాలసంఘ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు బలిరెడ్డి సూరిబాబు, బొడ్డేడ మిత్రమండలి సభ్యులు కరణం గణేష్, మధు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

హంస వాహనంపై వెంకన్న తిరువీధి సేవలు



హంస వాహనంలో తిరువీధి సేవలు నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : ధనుర్మాస అధ్యయనోత్సవాల్లో భాగంగా ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం నిత్యార్చనలు అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మూలవిరాట్‌కు, వేణుగోపాలస్వామికి, ఆండాళ్లమ్మ వారికి విశేష పూజలు, బాల భోగనివేదన, రాజ భోగనివేదన నిర్వహించిన అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను హంసవాహనంపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి తిరువీధి సేవలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు తీర్థగోష్టి నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై 23వ పాశురాన్ని విన్నపం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు వరప్రసాద్, అర్చక స్వాములు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా రేపల్లె వేడుకలు



పాండురంగ స్వామికి రేపల్లె వేడుకలు

పాయకరావుపేట : పట్టణంలో గల శ్రీ రాధా రుక్మిణీ సహిత పాండురంగ దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెపల్లె వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పచ్చ కాయగూరలతో సారె కోలాటాలతో హరి సంకీర్తనతో విష్ణు సహస్ర నామ పారాయణంతో శ్రీ కృష్ణునితో శ్రీవారి కోవెల నుంచి సూర్యమహల్ వరకు శోభయాత్ర అనంతరం స్వామివారి సన్నిధిలో హరిదాసు భక్తులు బియ్యం, స్వయంపాకాలు దానాలు చేశారు.

పి.ధర్మవరంలో నేడు గడపగడపకు

ఎస్.రాయవరం : పి.ధర్మవరం గ్రామంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రామచంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్టు చెప్పారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది సకాలంలో హాజరు కావాలన్నారు.